రానున్న ఎన్నికల్లో టీడీపీకి పేదలే సమాధి కడతారు

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే మేకతోటి సుచరిత
- చంద్రబాబు వ్యాఖ్యలకు నిరసన ర్యాలీ

గుంటూరు రూరల్: నిరుపేదలంటే చంద్రబాబుకు చులకన అని, పేదలంతా రానున్న ఎన్నికల్లో టీడీపీకి సమాధికడతారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే మేకతోటి సుచరిత పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల్లో భాగంగా పేదలకు పంపిణీ చేసిన ఇళ్ల స్థలాల విషయంలో చంద్రబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలపై నిరసన ర్యాలీ శనివారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న అధికారంలోకి రాగానే నవరత్నాల పథకాలలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 35 లక్షల మంది పేదలకు ఇంటిస్థలాలను అందించారన్నారు. చంద్రబాబు చరిత్రలో ఎన్నడూ పేదలకు సెంటు స్థలం ఇచ్చిందిలేదని ఎద్దేవా చేశారు. తాను ఇవ్వకపోగా పేదలు చిరకాల కోరిక సొంతింటి నిర్మాణాలను సమాధులతో పోల్చిన నీచ సంస్కృతి చంద్రబాబుదని దుయ్యబట్టారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు టీడీపీని పేదలంతా కలసి సమాధికట్టాలని సూచించారు. 40 సంవత్సరాల రాజకీయ అనుభవం అని చెప్పే చంద్రబాబుకు పేదలపై ఏమాత్రం ప్రేమ ఉందో అర్థమవుతుందని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు తుమ్మల సుబ్బారావు, వైస్ ఎంపీపీ దర్శి సుజాత, కార్పొరేటర్ ఏరువ సాంబిరెడ్డి, సర్పంచులు డబ్బారి సూర్యప్రకాశరావు, నల్లమేకల అప్పమ్మ, దొడ్డా సామ్రాజ్యం, ఆర్అండ్‌బీ కార్పొరేషన్ డైరెక్టర్ పిల్లిమేరి, సచివాలయాల మండల కన్వీనర్ ఎదురుపాక వెంకట్, పార్టీ సీనియర్ నాయకులు మెట్టు వెంకటప్పారెడ్డి, తంగెళ్ల నాగేశ్వరరావు, మాధవరావు, ఇంద్ర, ఏరువ జగన్‌మోహన్‌రెడ్డి, దొడ్డా రాంజీఅంబేద్కర్, కందుకూరి జ్యోతి, దాసరి నాగరాజు, పోతురాజు, తోట నాగేశ్వరరావు పాల్గొన్నారు.



చిన్నపలకలూరు ప్రధాన రహదారిలో నిర్వహించిన నిరసన ర్యాలీలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే మేకతోటి సుచరిత తదితరులు


జొన్నలగడ్డలో వలంటీర్లను సన్మానించి వారితో ఎమ్మెల్యే మేకతోటి సుచరిత తదితరులు

నిస్వార్థ సేవకులు వలంటీర్లు

గుంటూరు రూరల్: నిస్వార్థంతో కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి గడపకు అందించిన సేవకులు మన వలంటీర్లు అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే మేకతోటి సుచరిత పేర్కొన్నారు. శనివారం మండలంలోని చల్లావారిపాలెం, తురకపాలెం, లాలుపురం, చిన్నపలకలూరు, దాసుపాలెం, తోకావారిపాలెం, మల్లవరం, గోర్లవారిపాలెం, జొన్నలగడ్డ గ్రామాలలోని సచివాలయం పరిధిలో పనిచేస్తున్న వలంటీర్లను సన్మానించారు. ఉత్తమ సేవలు అందించిన వలంటీర్లకు సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర పురస్కారాలను అందించారు. కార్యక్రమంలో భాగంగా చల్లావారిపాలెం గ్రామంలో సేవా రత్న 1, సేవా మిత్ర 15, లాలుపురం గ్రామంలో సేవా రత్న 1, సేవా మిత్ర 33, తురకపాలెం గ్రామంలో సేవా మిత్ర 12, చిన్నపలకలూరు గ్రామంలో సేవా రత్న 1, సేవా మిత్ర 12, మల్లవరం సేవా రత్న 1, సేవా మిత్ర 11, జొన్నలగడ్డ సేవా మిత్ర 22 పురస్కారాలను అందించి వలంటీర్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు తుమ్మల సుబ్బారావు, వైస్ ఎంపీపీలు ఇంటూరి పద్మావతి అంజిరెడ్డి, దర్శి సుజాత, సర్పంచులు ఆరుదల సాంబశివరావు, డబ్బారి సూర్యప్రకాశరావు, నల్లమేకల అప్పమ్మ, మబ్బు శిరీష, వీరయ్య, దొడ్డా సామ్రాజ్యం, ఏరువ పద్మావతి, కార్పొరేటర్ ఏరువ సాంబిరెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీఓ శోభారాణి, ఆర్అండ్‌బీ కార్పొరేషన్ డైరెక్టర్ పిల్లి మేరి, సచివాలయాల మండల కన్వీనర్ ఎదురుపాక వెంకట్, పార్టీ సీనియర్ నాయకులు మెట్టు వెంకటప్పారెడ్డి, తంగెళ్ళ నాగేశ్వరరావు, తోట నాగేశ్వరరావు, ఏడుకొండలు, కందుకూరి జ్యోతి, నల్లమేకల మాధవరావు, ఏరువ జగన్‌మోహన్‌రెడ్డి, పోతురాజు, ఇంద్ర, వెంకటరావు, దర్శి సతీష్ పాల్గొన్నారు.

పాడి పశువుల ద్వారా అదనపు ఆదాయం

గుంటూరు రూరల్: పాడి పశువులు, డెయిరీ కేంద్రాల ద్వారా రైతన్నలకు అదనపు ఆదాయాన్ని కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న పాల వెల్లువ మహిళా డెయిరీలను ఏర్పాటు చేస్తున్నట్లు మాజీ మంత్రి, ఎమ్మెల్యే మేకతోటి సుచరిత పేర్కొన్నారు. శనివారం మండలంలోని చిన్నపలకలూరులో రూ.15.74 లక్షలతో నూతనంగా నిర్మించిన జగనన్న పాలవెల్లువ మహిళా డెయిరీ కేంద్రాన్ని ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయంతో పాటు పాడి పశువులతో పాల ఉత్పత్తిని పెంచి అదనపు ఆదాయ మార్గాలను చూపటం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం పాడి పశువులు పెంచి పాల ఉత్పత్తి చేసి ఆదాయ మార్గాల పెంచుకోవచ్చన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తుమ్మల సుబ్బారావు, వైస్ ఎంపీపీ దర్శి సుజాత, ఆర్అండ్‌బీ డైరెక్టర్ పిల్లి మేరి, ఇన్‌చార్జి ఎంపీడీఓ శోభారాణి, సర్పంచులు డబ్బారి సూర్యప్రకాశరావు, నల్లమేకల అప్పమ్మ, కార్పొరేటర్ ఏరువ సాంబిరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ ఎదురుపాక వెంకట్, పార్టీ సీనియర్ నాయకులు మెట్టు వెంకటప్పారెడ్డి, తంగెళ్ళ నాగేశ్వరరావు, దాసరి నాగరాజు, తోట నాగేశ్వరరావు, పోతురాజు, ఇంద్ర, జగన్‌మోహన్‌రెడ్డి, మాధవరావు, రాంజీఅంబేద్కర్, కందుకూరి జ్యోతి పాల్గొన్నారు.

గ్రామ వలంటీర్లకు సత్కారం


వలంటీర్లకు సేవా పురస్కారాలను అందజేస్తున్న ఎంపీపీ కె.సాహితి

చేబ్రోలు: ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులు, సంక్షేమ సారథులు వలంటీర్ల సేవలు అభినందనీయమని చేబ్రోలు ఎంపీపీ కె.సాహితి అన్నారు. చేబ్రోలు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం చేబ్రోలు మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఐదు గ్రామ సచివాలయాల వలంటీర్లకు సేవా పురస్కారాలను అందజేశారు. సేవా వజ్ర, సేవా రత్న, సేవామిత్ర పురస్కారాలను ప్రదానం చేశారు.

జీడీసీఎంఎస్ డైరెక్టర్ కుర్రా పాములు, సొసైటీ అధ్యక్షుడు చందు సాంబశివరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టి ప్రతి సంక్షేమ పథకాన్ని విజయవంతం చేయటంలో వలంటీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బి.బాబూరావు, పంచాయతీ కార్యదర్శి వైపీఏ ప్రసాద్, ఉప సర్పంచి సీహెచ్ చినబాబు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

యనమదల లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణం చేపట్టాలి



ప్రత్తిపాడు: ప్రత్తిపాడు మండలం యనమదలలోని హౌసింగ్ లేఅవుట్‌లో హౌసింగ్ డే కార్యక్రమం శనివారం నిర్వహించారు. జిల్లా పంచాయతీ అధికారి ఆర్.కేశవరెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ త్వరగా ఇళ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. కార్యక్రమానికి కేవలం ఇద్దరే ఇద్దరు లబ్ధిదారులు హాజరయ్యారు. లేఅవుట్‌లో 138 మందికి ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేయగా 20 మంది బేస్‌మెంట్ లెవల్, ముగ్గురు శ్లాబ్ లెవల్ వరకు ఇళ్లు నిర్మించుకోగా, ఆరు ఇళ్లు పూర్తయ్యాయి. వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు పరిస్థితిని డీపీఓకు వివరించారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ సురేష్‌బాబు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



చేబ్రోలు: కారు, బైక్ ఢీకొన్న ఘటనలో యువకుడు మృతి చెందిన ఘటన చేబ్రోలు మండలం నారాకోడూరు గ్రామ శివారులో శనివారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలు.. చేబ్రోలు మండలం పాతరెడ్డిపాలేనికి చెందిన జస్వంత్ బీబీసీ రహదారి పక్కన ఫుడ్ కోర్టును నిర్వహిస్తున్నాడు. రాత్రి సమయంలో ద్విచక్ర వాహనంపై చేబ్రోలు వైపు బయలు దేరాడు. విజయవాడ నుంచి పొన్నూరు వైపు వెళ్తున్న కారు అతివేగంతో బైక్‌ను ఢీ కొట్టింది. ఎగిరి రోడ్డు పక్కన పడిన జస్వంత్ అక్కడిక్కడే మృతి చెందాడు. కారులో ప్రయాణిస్తున్న నలుగురు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చేబ్రోలు పోలీసులు కేసు నమోదు చేశారు.

వ్యక్తికి గాయాలు..

చేబ్రోలు: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి గాయపడిన ఘటన చేబ్రోలు మండలం వడ్లమూడిలో శనివారం చోటుచేసుకుంది. వివరాలు.. వడ్లమూడి గౌడపాలేనికి చెందిన వై.కోటి రామమూర్తి ద్విచక్ర వాహనంపై అడ్డరోడ్డు ప్రాంతానికి వెళ్తున్నాడు. అన్నపూర్ణమ్మ కాలనీ ఎదురుగా వస్తున్న ఆటో ప్రమాదశాత్తూ ఢీ కొట్టింది. ఘటనలో కోటిరామమ్మూర్తికి కాలు విరిగింది. క్షతగాత్రుడిని 108లో తెనాలిలోని ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

జూదరుల అరెస్టు

గుంటూరు ఈస్ట్: బృందావన్ గార్డెన్స్‌లో కొందరు పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో పట్టాభిపురం పోలీసులు శనివారం దాడి చేశారు. ఐదుగురిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. వారి వద్ద నుంచి ఐదు సెల్‌ఫోన్లు, రూ. 80,400 స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్య

ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్యపై అరండల్‌పేట పోలీసులు కేసు నమోదు చేశారు. అరుంధతీనగర్‌లో నివసించే రావెల రామకోటయ్య (48) గుంటూరు డిపో ఆర్టీసీ డ్రైవర్‌గా పని చేస్తుంటాడు. కుటుంబ కలహాల నేపథ్యంలో శుక్రవారం రాత్రి చీరతో ఫ్యానుకు ఉరి వేసుకున్నాడు. కుటుంబ సభ్యులు గమనించి అతడ్ని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తిపై దాడి

వ్యక్తిపై ముగ్గురు దాడి చేసిన ఘటనపై నగరంపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. బృందావన్ గార్డెన్స్‌కు చెందిన ప్రవీణ్ నగరంపాలెం పోలీసు స్టేషన్ పరిధిలో వెళుతుండగా సాయి, మరో ఇద్దరు కలసి పాతకక్షల నేపథ్యంలో దాడి చేశారు. బాధితుడు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

రైతుబజార్‌లో మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

కొరిటిపాడు(గుంటూరు): ఆర్టీసీ బస్టాండ్ రైతుబజారులోని రైతులు, డ్వాక్రా మహిళలు, పూల షాపుల యజమానుల సహకారంతో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు బి.రాజబాబు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండు వేసవిలో వినియోగదారులు, పాదచారులు, కార్మికుల దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో నాని, సురేష్, రవివర్మ, రాజు పాల్గొన్నారు.

ఆక్రమిత స్థలాల క్రమబద్ధీకరణకు గ్రీన్‌సిగ్నల్

- 100 గజాల్లోపు వారికి ఉచితంగా డీకే పట్టా
- డిసెంబరు నెలాఖరు వరకు దరఖాస్తుకు అవకాశం

ప్రత్తిపాడు: భూముల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రభుత్వ భూములలో ఏళ్ల తరబడి నివాసం ఉంటున్న నిరుపేదలకు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సర్కారు శుభవార్త చెప్పింది. ఆవాస స్థలాలను క్రమబద్ధీకరించేందుకు సిద్ధమయింది. ఇందుకుగాను అర్హుల నుంచి దరఖాస్తులు కోరింది. బీఎస్‌ఓ 21, 26కి అనుగుణంగా 2019 అక్టోబరు 15 లేదా అంతకు పూర్వం అభ్యంతరం లేని ప్రభుత్వ భూములను అనధికారికంగా ఆక్రమించుకుని జీవిస్తున్న వ్యక్తులకు భూమిని క్రమబద్ధీకరించే (కేటాయించే) కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం జీఓ ఎంఎస్ నంబర్ 60 ద్వారా ప్రజల ముంగిటకు తీసుకువచ్చింది.

నిర్ణీత రుసుం చెల్లించి..

అనధికారికంగా ఆక్రమించుకుని నివాసం ఉంటున్న ప్రభుత్వ భూములను క్రమబద్ధీకరించుకోదలచిన వారు తమ ఆధీనంలో ఉన్న భూములకు ప్రభుత్వం నిర్ణయించిన రుసుంను చెల్లించాల్సి ఉంటుంది. 100 గజాల్లోపు ఉన్న వారికి 10 ఏళ్లలోపు భూ బదలాయింపు హక్కులు లేకుండా, పదేళ్ల తర్వాత భూ బదలాయంపు హక్కు సంక్రమించేలా ఉచితంగా డీకే పట్టా మంజూరు చేస్తారు. 101- 200 చదరపు గజాల వరకు బేసిక్ విలువలో 50 శాతం, 201–300 చదరపు గజాల వరకు బేసిక్ విలువలో 100 శాతం, 300–500 చదరపు గజాల వరకు బేసిక్ విలువలో 150 శాతం ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది.

డిసెంబరు 31లోగా దరఖాస్తు..

పూర్వం అభ్యంతరం లేని అనధికారికంగా ఆక్రమించుకుని ఉన్న ప్రభుత్వ భూములను క్రమబద్ధీకరించుకోవాలనుకునే వారు డిసెంబరు 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. 101–500 చదరపు గజాల వరకు క్రమబద్ధీకరించుకోవాలనుకున్న వారికి నిర్ణీత రుసుం చెల్లించిన తరువాత రెవెన్యూ అధికారులు కాన్వేయన్స్ డీడ్ ద్వారా సదరు ఆస్తికి సంబంధించిన హక్కులను బదలాయిస్తారు. అభ్యంతరం లేని అనధికారికంగా ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని నివసిస్తున్న వారు వారి గృహానికి సంబంధించిన విద్యుత్ కనెక్షన్, ఇంటి నిర్మాణ అనుమతి పత్రం, కుళాయి పన్ను రసీదు, ఇతర ఆధారాలున్నట్లయితే గ్రామ వార్డు సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇతరుల వద్ద(కమ్యూనిటీ) లేని గ్రామ కంఠం భూములు, మందబయలు, నూర్పిడి కల్లాలు, పశువుల సంతలకు వినియోగించే భూములు.. వంటివి అభ్యంతరం కాని ఆక్రమిత ప్రభుత్వ భూముల పరిధిలోనికి వస్తాయని రెవెన్యూ అధికారులు తెలిపారు.

అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

రాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరం కాని ఆక్రమిత ప్రభుత్వ భూముల్లోని ఆవాస స్థలాల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. 2019 అక్టోబరు 15వ తేదీ నాటికి గానీ అంతకు పూర్వం గానీ అనధికారికంగా ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని నివాసం ఉంటున్న వ్యక్తులు భూములను క్రమబద్ధీకరించుకునేందుకు అర్హులు. వంద గజాల్లోపు వారికి ఉచితంగా డీకే పట్టా ఇస్తాం. ఆపై 500 గజాల్లోపు వారు నిర్ణీత రుసుం చెల్లిస్తే, కాన్వేయన్స్ డీడ్ ద్వారా సదరు ఆస్తికి సంబంధించిన హక్కులను వారికి బదలాయిస్తాం.

–ఎంఎల్ సంజీవకుమారి, తహసీల్దార్, ప్రత్తిపాడు

సమస్యల పరిష్కారానికే గడప గడపకు..

- ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య
- కొప్పురావూరులో గడప గడపకూ మన ప్రభుత్వం

పెదకాకాని: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య అన్నారు. పెదకాకాని మండలం కొప్పురావూరులో గడప గడపకు మన ప్రభుత్వం శనివారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ బుక్‌లెట్ అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలను కలసి వారి సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే గడప గడపకూ ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన సాగుతుందన్నారు. ప్రజా సంకల్పయాత్రలో ప్రజల సమస్యలు స్వయంగా తెలుసుకుని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టో ప్రకటించడం జరిగిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పరిపాలన సాగుతుందన్నారు. గ్రామంలో 375 కుటుంబాలను కలసి వారికి ప్రభుత్వం ద్వారా అమలు అవుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం కొప్పురావూరు మంచినీటి చెరువు కట్ట చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మించేందుకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తుల్లిమిల్లి శ్రీనివాసరావు, సర్పంచి ఆలా సాంబశివరావు, జెడ్పీటీసీ సభ్యురాలు గోళ్ల జ్యోతి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కామినేని శ్రీనివాసరావు, ఎంఎస్ఎంఈ డైరెక్టర్ భీమవరపు విజయలక్ష్మి, ఎంపీడీఓ బీవీ మల్లేశ్వరరావు, వ్యవసాయ పరపతి సంఘం చైర్‌పర్సన్ తోట శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యురాలు దంతాల శివపార్వతి, మాద రాధా, స్థానిక నాయకులు చిల్లా వెంకటేశ్వరరావు, పరకండ్ల నాగేశ్వరరావు, తిరుమలశెట్టి పాలోచన, రాజశేఖర్, కామినేని మోహనరావు, యర్రంశెట్టి తులసీరామయ్య, ఏనుగుల శ్రీనివాసరావు, నందిగం పృథ్వి, చాగంటి మురళీమోహనరెడ్డి, సయ్యద్ సుభాని పాల్గొన్నారు.


కొప్పురావూరులో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య

దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు దోహదం

ప్రత్తిపాడు: చలివేంద్రాలు ప్రజల దాహార్తిని తీర్చేందుకు దోహదపడతాయని తహసీల్దార్ ఎంఎల్ సంజీవకుమారి అన్నారు. నియోజకవర్గ కేంద్రం ప్రత్తిపాడు బస్టాండు సెంటరులో అద్దేపల్లి గణపతి ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో శనివారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా హాజరైన తహసీల్దార్ సంజీవకుమారి, ఎంపీడీఓ శ్రీరమ్య చలివేంద్రాన్ని ప్రారంభించారు. పాదచారులు, స్థానికులకు చల్లని తాగునీటిని అందించారు. సంజీవకుమారి మాట్లాడుతూ మండు వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు పెద్ద మనస్సుతో ముందుకు వచ్చిన దాతల చొరవ అభినందనీయమన్నారు. భూమిపై మనం చేసే మంచి పనులే, మనల్ని స్వర్గం వైపు నడిపిస్తాయని చెప్పారు. ఎంపీడీఓ శ్రీరమ్య మాట్లాడుతూ రోహిణి కార్తె రానున్న నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. వృద్ధులు, చిన్నారులు అత్యవసరమైతే మినహా బయటకు రావద్దని చెప్పారు. చలివేంద్రాల ఏర్పాటు వలన ఎంతో మంది ప్రయాణికుల దాహార్తిని తీర్చవచ్చని వివరించారు. కార్యక్రమంలో పోతురాజు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.


తాగునీరు అందిస్తున్న తహసీల్దార్ సంజీవకుమారి, ఎంపీడీఓ శ్రీరమ్య

మహా కుంభాభిషేకం పోస్టర్ ఆవిష్కరణ



పెదకాకాని: శివాలయంలో జూన్ 1,2,3 తేదీల్లో నిర్వహించనున్న మహా కుంభాభిషేకాన్ని విజయవంతంగా చేయాలని ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య కోరారు. మహా కుంభాభిషేకం బ్రోచర్, గోడపత్రిక, కరపత్రాలు శనివారం ఆవిష్కరించారు. పెదకాకాని శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి దేవస్థానంలో మహా కుంభాభిషేకం శాస్త్రోక్తముగా నిర్వహించనున్నారు. దేవదాయ శాఖ ఉప కమిషనర్ ఈమని చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ సహాయ కమిషనర్ ఎన్.శ్రీనివాస్ రెడ్డి, దేవస్థాన ప్రధాన అర్చకులు పొత్తూరి లక్ష్మీనారా యణ వరప్రసాద్, ఆలయ వేద పండితులు పోలేపెద్ది శివరామకృష్ణ అవధాని, చండీ పారాయణ మకరాల పవన్ కుమార్ శర్మ పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రత్తిపాడు: నియోజకవర్గ కేంద్రం ప్రత్తిపాడు పంచాయతీ కార్యాలయంలో ఆదివారం నరసరావుపేటకు చెందిన ఎం వీ రెడ్డి కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు హాస్పిటల్ ఎండీ డాక్టర్ మద్దం వివేకానందరెడ్డి తెలిపారు. నేత్ర సమస్యలున్న వారు నేరుగా శిబిరం వద్దకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. తమ ఆస్పత్రిలో ఈహెచ్ఎస్‌తో పాటు ఆరోగ్యశ్రీ అవకాశం కూడా ఉందని, అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ప్రకటనలో పేర్కొన్నారు.

అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ పాలన

ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య

పెదకాకాని: ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన చేస్తుందని ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య అన్నారు. పెదకాకాని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎంపీపీ తుల్లిమిల్లి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలు జరిగేలా చూడాల్సిన బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యురాలు గోళ్ల జ్యోతి, ఎంపీడీఓ బీవీ మల్లేశ్వరరావు, తహసీల్దార్ పి.రత్నం, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు గుజ్జుల సుమతి, ఎంఎస్ఎంఈ డైరెక్టర్ భీమవరపు విజయలక్ష్మి పాల్గొన్నారు.

అదనపు తరగతి గదులు ప్రారంభం(

పెదకాకాని: ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా సర్కారీ స్కూళ్ల దశ దిశ మార్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. పెదకాకాని జిల్లా పరిషత్ పాఠశాలలో మనబడి నాడు నేడు పథకం కింద నాబార్డు నిధులు రూ.98.30 లక్షలతో నిర్మించిన నాలుగు నూతన తరగతి గదులను ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మన బడి నాడు– నేడు పథకం కింద ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కోట్లరూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ తుల్లిమిల్లి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యురాలు గోళ్ల జ్యోతి, సర్పంచి గోళ్ల స్వరూపరాణి, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు గుజ్జుల సుమతి, ఎంపీటీసీ సభ్యులు మాతంగి నిర్మల, షేక్ షహనాజ్, దంతాల శివపార్వతి, ఎంపీడీఓ బీవీ మల్లేశ్వరరావు, ఎంఈఓ డి.బలిరాం, ఎంఎస్ఎంఈ డైరెక్టర్ భీమవరపు విజయలక్ష్మి పాల్గొన్నారు.


పెదకాకానిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య

జొన్న వ్యర్థాలతో భూ సారాన్ని పెంచుకోవచ్చు


జిల్లా వ్యవసాయశాఖాధికారి నున్నా వెంకటేశ్వర్లు

చేబ్రోలు(పొన్నూరు): రబీలో సాగు చేసిన జొన్న, మొక్కజొన్న వ్యర్థాలను తగుల పెట్టకుండా భూమిలో కలియబెట్టి భూసారాన్ని పెంచుకోవచ్చునని జిల్లా వ్యవసాయ అధికారి నున్నా వెంకటేశ్వర్లు సూచించారు. పొన్నూరు మండలం తాళ్లపాలెం గ్రామం సంగమేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో శనివారం వ్యవసాయ వ్యర్థాలను తగలబెట్టకుండా భూమిలో కలియబెట్టి భూసారాన్ని పెంచుట అనే అంశంపై రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వ్యవసాయ వ్యర్థాలు కుళ్లి భూమికి సేంద్రియ ఎరువుగా మారుతుందని వివరించారు. కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం టీపీడీ పీ రామాంజనేయులు, శాస్త్రవేత్త ఎం.గంగాదేవి, పొన్నూరు ఏడీఏ సీహెచ్ తిరుమలదేవి, ఏఎంసీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు పద్మలీల, సర్పంచి వీరయ్య పాల్గొన్నారు.


తాళ్లపాలెంలో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ శాఖాధికారి నున్నా వెంకటేశ్వర్లు


ఖాజీల కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటుకు కృషి

లక్ష్మీపురం: రాష్ట్ర ప్రభుత్వం ఖాజీల కోసం ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ఖాజీల సంఘం ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ రిజ్వాన్ విజ్ఞప్తి చేశారు. దీనిపై ప్రభుత్వ ఖాజీలందరూ జేఏసీగా ఏర్పడి ప్రభుత్వానికి విన్నవించనున్నట్లు చెప్పారు. పొన్నూరు రోడ్డులోని ఆంధ్ర ముస్లిం కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వ ఖాజీల అసోసియేషన్ సమావేశాన్ని శనివారం సంఘ అధ్యక్షుడు ఖాజీ అబ్దుల్ అజీమ్ అధ్యక్షతను నిర్వహించారు. ఈ సందర్భంగా రిజ్వాన్ మాట్లాడుతూ ఖాజీలంతా మ్యారేజ్ సర్టిఫికెట్లు ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఒక ఖాజీ పని చేసే చోట మరొకరిని నియమించుకోవడాన్ని కూడా నిరోధిస్తామని చెప్పారు. ఖాజీలకు గుర్తింపు కార్డులతో పాటు హెల్త్ కార్డులు, నివాస గృహాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరతామని పేర్కొన్నారు. అనంతరం ఖాజీ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు, సంఘ నాయకులు ప్రసంగించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ఖాజీల సంఘం ఉపాధ్యక్షుడు ముఫ్తి ఖలీల్, కోశాధికారి ఇమామ్, ఏలూరు బాజీ, హుస్సేన్, ముఫ్తి జావీద్, తయ్యబ్, పలు జిల్లాల ఖాజీలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రిజ్వాన్

కరిముల్లా బాబా దర్గా నిషానిలో గంధం పంపిణీ


కరిముల్లా షా ఖాదరి ని దర్శించుకున్న భక్తులు

పెదకాకాని: కరిముల్లా షా ఖాదరి నిషాని ఉరుసు గంధ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. పెదకాకాని బాజీనగర్‌లోని కరిముల్లా షా ఖాదరి నిషాని వారి 14వ ఉరుసు గంధ మహోత్సవాల్లో పాల్గొనేందుకు రాష్ట్ర నలుమూలల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. మూడు రోజుల ఉరుసు మహోత్సవములో భాగంగా శుక్రవారం రాత్రి దర్గా నుండి గుర్రం మేళతాళాలు, సన్నాయి వాయిద్యాల మధ్య గంధం, గొప్ప ఊరేగింపుగా బయలు దేరి పురవీధులలో గ్రామోత్సవం నిర్వహించారు. దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కరిముల్లా షా ఖాదరి నిషాని కి చేరుకుని బాబావారిని దర్శించుకున్నారు.

వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న జేసీ

నగరంపాలెం: లాలాపేటలోని శ్రీ పద్మావతి ఆండాళ్ సమేత శ్రీ వెంకటేశ్వర దేవస్థానంలో స్వామిని శనివారం సాయంత్రం జిల్లా సంయుక్త కలెక్టర్ (జేసీ) రాజకుమారి దర్శించుకుని, పూజలు చేశారు. ఆలయ మర్యాదలతో ఆమెకు అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం జేసీని సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో దేవస్థానం సహాయ కమిషనర్ డి.శ్రీనివాసరావు, చైర్మన్ పి.జయప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.